# Kidnapped boy rescued in 24 hours





**| Neredmet | "Bureaucrats News" |** On Thursday, Komna Police of Odisha state have approached Rachakonda Police and requested for help in the investigation of a Boy child kidnapping case. On the instructions of CP Rachakonda G Sudheer Babu, IPS a team was formed in constitution of IT Cell, SOT and local L&O Police of Bom malaramaram and rescued the Victim Boy within 24 hours from the kidnappers who was hidden in the Brick Kilns of Thumkunta village of Bommalaramaram Mandal. On 29th Sept 2024 the victim boy aged was kidnapped by the accused Padmini Maji from the locality of Lahand apali, Komna where the victim Boy resides, on which the father of the victim Boy Sri Arjun Bemal has lodged a complaint, during the course of investigation the Odisha Police with the technical inputs suspected the accused to be taken shelter in Rachakonda limits but they could not exactly trace out the place where the accused have taken shelter. Rescue of Victim - On the approach of Odis ha Police, CP Rachakonda G Sudheer Babu IPS instructed to form a team and rescue the victim boy. Immediately a team consisting of IT Cell, SOT Bhongir traced out the shelter place of the accused and with the help of Bomm alarama ram Police, Odisha Police have apprehended the accused persons near the Brick Kilns of Thumkunta village, Bommalaramaram Mandal where they have taken shelter and were working in the bricks manufacturing unit and rescued the victim Boy within 24 hours was handed over to Komna Police of Odisha for further invest igation The above good work was done under the direct supervision of G Sudheer Babu, IPS., Commissioner of Police, Rachakonda, and under the guidance of M Rajesh chandra, IPS., DCP Bhongir, A Ramana Reddy, DCP, SOT-I, N Narsimha Reddy, Addl DCP, SOT-I, Ch Laxminarayana Addl DCP Bhongir, V Srikanth Goud, ACP, SOT-I, Narender Goud ACP, IT Cell Rachakonda, SOT Bhongir team and Bommalaramaram Police has coordinated with Odisha Police in the apprehension of the accused and in the rescue of the victim Boy

# ఒడిశాలో బాలుడి కిడ్నాప్

## 24 గంటల్లో కేసు ఛేదించిన రాచకొండ పోలీసులు

సిటీబ్యూరో, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ): ఒడిశాలో కిడ్నాపైన బాలుడి కేసును 24 గంటల్లో ఛేదించిన ఐటీ సెల్, ఎస్ఓటీ పోలీసులను రాచకొండ సీపీ సుధీర్‌బాబు అభినందించారు. ఒడిశాలోని కొమ్న పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ బాలుడి గతనెల 29న కిడ్నాప్ అయ్యాడు. నిందితులు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్నట్లు గుర్తించిన ఒడిశా పోలీసులు గురువారం రాచకొండ పోలీస్ కమిషనర్‌ను సంప్రదించారు. వెంటనే ఐటీసెల్‌తో పాటు భువనగిరి ఎస్ఓటీ, బొమ్మల రామారం పోలీసులను అప్రమత్తం చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు.. బాలుడిని కిడ్నాప్ చేసిన ఒడిశాకు చెందిన దుర్యోధన్ భర్తి, పద్మిని మాజీ తూంకుంట గ్రామ పరిధిలో బ్రిక్స్ తయారు చేసే చోట షెల్టర్ తీసుకున్నట్లు గుర్తించి, పట్టుకున్నారు. వారి వద్ద నుంచి బాలుడిని సురక్షితంగా ఒడిశా పోలీసులకు అప్పగించారు. భువనగిరి డీసీపీ రాజేశ్ చంద్ర, ఎస్ఓటీ డీసీపీ రమణారెడ్డితో పాటు సిబ్బందిని సీపీ అభినందించారు.



బాలుడిని ఒడిశా పోలీసులకు అప్పగిస్తున్న సీపీ సుధీర్‌బాబు, ఇతర అధికారులు

# ఒడిశాలో బాలుడి కిడ్నాప్.. రక్షించిన రాచకొండ పోలీసులు

ఈనాడు, హైదరాబాద్: ఒడిశాలో అపహరణకు గురైన బాలుడిని రాచకొండ పోలీసులు కాపాడారు. బాలుడు 12 రోజుల క్రితం అపహరణకు గురవ్వగా ఒడిశా పోలీసుల అభ్యర్థనతో రంగంలోకి దిగిన భువనగిరి ఎస్వోటీ బృందం 24 గంటల్లోనే కేసును ఛేదించింది. రాచకొండ సీపీ సుధీర్‌బాబు గురువారం ఓ ప్రకటనలో కేసు వివరాలు వెల్లడించారు. ఒడిశాలోని బలంగీర్ జిల్లాకు చెందిన పద్మిని మాజీ (35), నౌపడ జిల్లా కోమ్నా రాణాకు చెందిన దుర్యోధన్ బరిహా(30)తో సహజీవనం చేస్తోంది. దుర్యోధన్ యాదాద్రి జిల్లా బొమ్మల రామారం మండలానికి వచ్చి ఒక ఇటుక బట్టీలో పనిచేస్తున్నాడు. ఇద్దరూ ఒక చిన్నారిని అపహరించాలనుకున్నారు. పథకం ప్రకారం పద్మిని.. కోమ్నా పరిధిలో దంపతుల దగ్గర పనికి కుదిరింది. వారి కుమారుడి(5)ని గత నెల 29న అపహరించి రైల్లో సికింద్రాబాద్‌కు, అక్కడి నుంచి బొమ్మలరామారంలో ఉంటున్న దుర్యోధన్ వద్దకు వచ్చింది. బాలుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కోమ్నా పోలీసులు ఈనెల 29న కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



**బాలుడు, అతడి తల్లితో రాచకొండ సీపీ సుధీర్‌బాబు, డీసీపీ రమణారెడ్డి, ఏసీపీ నరేందర్‌గౌడ్ తదితరులు**

## ప్రత్యేక బృందంతో బాలుడి గుర్తింపు

పద్మిని రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉంటున్నట్లు అక్కడి పోలీసులు గుర్తించినా.. నిర్దిష్ట ప్రాంతం కనుక్కోలేకపోయారు. పోలీసులు దుర్యోధన్‌కి ఫోన్ చేసినా తనకు ఎవరూ తెలియదని బుకాయించాడు. దీంతో ఒడిశా పోలీసులు మంగళవారం రాచకొండ సీపీ సుధీర్‌బాబును సంప్రదించి కేసు వివరాలు చెప్పారు. బాలుడిని గుర్తించేందుకు ఐటీ సెల్, భువనగిరి ఎస్వోటీతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేయించారు. సాంకేతిక ఆధారాలతో బాలుడు, పద్మిని బొమ్మలరామారం పరిధిలో ఉన్నట్లు గుర్తించారు. తూముకుంట గ్రామంలో చిన్నారి ఆచూకీ లభ్యమైంది. పద్మిని, దుర్యోధన్‌ని అదుపులోకి తీసుకున్నారు. కోమ్నా పోలీసులు, బాలుడి తల్లిదండ్రులకు సమాచారమివ్వగా గురువారం కమిషనర్ కార్యాలయానికి చేరుకున్నారు. బాలుడిని తల్లికి అప్పగించారు. చిన్నారిని రక్షించిన బృందాన్ని కమిషనర్ అభినందించారు.